తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 17-5-2024 | పేజీల్-12

# టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

## వెబ్‌సైట్లో అందుబాటులోకి తెచ్చిన అధికారులు

**హైదరాబాద్,మే16:** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మే 20 నుంచి జూన్ 2వరకు వివిధ తేదీల్లో జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. బుధవారమే హాల్‌టికెట్లను విడుదల చేస్తారని అభ్యర్థులు ఎదురుచూసినప్పటికీ.. మే 16న విడుదల చేస్తామని పేర్కొన్న అధికారులు గురువారం సాయంత్రం వెబ్‌సైట్‌లో ఉంచారు. అభ్యర్థులు తమ జర్నల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేసి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెట్ కోసం 2,83,441 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మే 20 నుంచి జరిగే ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు; అలాగే,

మిగతా 2లో..




## తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికపై

# పార్టీల దృష్టి

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం పోటీ

**హైదరాబాద్,మే16:** పోటీ చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈనెల 27 న పోలింగ్ జరగనుండడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్ రెడ్డి. బిజెపి నుండి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీలో అన్నారు. పోలింగ్‌కు పది రోజుల సమయం ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని

మిగతా 2లో..

తెలంగాణ పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక హడహుడి మొదలైంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఉపఎన్నిక అనివార్యమైంది.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న హరీశ్ రావు

**యాదాద్రి భువనగిరి,మే16:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. అలాగే లక్ష్మీ నరసింహస్వామి వారిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## థియేటర్ల మూసివేత వ్యక్తిగత నిర్ణయం

### ఐపిఎల్, ఎన్నికల కారణంగా ప్రేక్షకులు కరువు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి వెల్లడి

**హైదరాబాద్,మే16:** ఓ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం వల్లే థియేటర్లలో ప్రస్తుతం సినిమాలు ప్రదర్శితం కావడం లేదని వస్తున్న వార్తలను టీఎఫ్‌పీసీ తెలుగు చలన

మిగతా 2లో..

## ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే

# జీవన్‌రెడ్డికి షాక్

### బకాయిలు చెల్లించనందుకు చర్యలు

### షాపింగ్‌మాల్‌కు తాళంవేసిన ఆర్టీసీ అధికారులు

**నిజామాబాద్,మే16:** ఆర్మూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి ఆర్టీసీ అధికారుల బిగ్ షాక్ ఇచ్చారు. అద్దె బకాయిలు రూ. 2.50కోట్లు డబ్బులు చెల్లించకపోవడంతో ఆయన షాపింగ్ మాల్ ను సీజ్ చేశారు. షాపింగ్ మాల్ గేటుకు ఆర్టీసీ అధికారులు తాళం వేశారు. షాపింగ్ మాల్‌లో ఉన్న దుకాణదారుల ను బయటకు పంపించేశారు ఆర్టీసీ అధికారులు. వెంటనే షాపింగ్ మాల్ ఖాళీ చేయాలంటూ దుకాణదారులను హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బకాయిలను చెల్లించనందున ఆర్మూర్ ఆర్టీసీ స్థలంలోని జీవన్ రెడ్డి మాల్ను స్వాధీనం చేసుకున్నామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. 2013లో విష్ణుజిత్ ఇన్ఫ్రా పేరిట 33 ఏళ్ల కు లీజ్ కు తీసుకున్న స్థలాన్ని 2017లో జీవన్ రెడ్డి సతీమణి ఓవర్టేక్ చేసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి రూ.2.51 కోట్ల బకాయి పెండింగ్ ఉందన్నారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో మాల్ సీజ్ చేశామన్నారు సజ్జనార్. 2012లో ఆర్మూర్ ఆర్టీసీకి చెందిన స్థలాన్ని జీవన్ రెడ్డి సతీమణి రజిత రెడ్డి.. విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ పేరిట లీజుకు తీసుకున్నారు. తర్వాతి కాలంలో స్థలాన్ని అదే సంస్థకు కేటాయిస్తూ ఆర్టీసీ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. రజితరెడ్డి పలు బ్యాంకుల్లో లోన్ తీసుకుని.. ఆ ల్యాండ్‌లో ఐదు అంతస్థుల విశాలమైన మల్టీప్లెక్స్ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. సినిమా హాల్స్, ఇతర సంస్థలకు రెంట్‌కు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ బకాయిలు రూ.7 కోట్ల 23 లక్షల71 వేల 807కు చేరుకున్నాయి. ట్రాన్స్‌కో బకాయిలు రూ.2 కోట్ల 57 లక్షల 20 వేల 2కు పెరిగాయి.






## బోనస్‌తో మద్దతు ధర

# చెల్లించాలి

### రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్

**కరీంనగర్,మే16:** రైతులకు బోనస్ చెల్లింపు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. వందల హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ అని రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు దిక్కు లేదన్నారు. రైతు బంధు, రైతు భరోసా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఛత్తీస్‌ఘడ్ తరహాలో ఎకరాకు 500 బోనస్ ఇస్తామని రైతులకు ఎన్నికల్లో హామీ ఇచ్చి విస్మరించారన్నారు. రైతుల బోనస్ కు ఆశపడి కాంగ్రెస్‌కు ఓటువేస్తే గద్దెనెక్కిన తరవాత మాట మార్చారన్నారు. బోనస్ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు. క్వింటల్ వడ్లకు 2200 రూపాయల మద్దతు ధరతో పాటు 500 బోనస్ ను బేషరతుగా అందించాలన్నారు. ఇప్పటి వరకు దొడ్డు వడ్లు , సన్న వడ్లు అని గుర్తించలె..ప్రభుత్వం సన్న వడ్లను ఏ రకంగా గుర్తిస్తారు..? అని ప్రశ్నించారు. వడ్లలో గ్రేడ్ 1 మాత్రమే ఉంటుంది..ప్రభుత్వం సన్న వడ్లను ఎలా గుర్తిస్తారు అని ప్రశ్నిస్తున్నాం అన్నారు. తెలంగాణలో యసంగి మొత్తం 90 శాతం మంది రైతులు దొడ్డు వడ్లు మాత్రమే పండిస్తారు..వారికి కూడా బోనస్ ఇవ్వాలన్నారు. వెనువెంటనే ప్రభుత్వం ప్రతీ రైతుకు ఓపీఎంఎస్ ద్వారా బోనస్ ఇవ్వాలన్నారు. వడ్ల కొనుగోలు చివరి దశలో ఉన్న ఇప్పటికీ 30 లక్షలు దాటలేదంటే మిగిలినవి ఎప్పుడు పూర్తి చేస్తారన్నారు. మా హయంలో 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇప్పుడు మాత్రం మొత్తం కేవలం 40 లక్షలు మాత్రమే అంటున్నారు..మిగతా వడ్లు ఏమయ్యాయన్నారు. గత సంవత్సరానికి ఇప్పటికీ ధాన్యం పంట ఎందుకు తగ్గిందన్నారు. రైతు ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన వాటిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలన్నారు. బోనస్ విషయంలో ప్రభుత్వం పునరలోచించకపోతే రైతుల పక్షాన మా ఉద్యమాలు తప్పవన్నారు.

## టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రెండు సెషన్లలో జరగనున్నాయి. షెడ్యూల్ ప్రకారం టెట్ ఫలితాలు జూన్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అభ్యర్థులకు ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే 7032901383 నంబర్‌కు సంప్రదించవచ్చని విద్యాశాఖ అధికారులు సూచించారు.

## థియేటర్ల మూసివేత వ్యక్తిగత నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

చిత్ర నిర్మాతల మండలి ఖండించింది. అది థియేటర్ల యజమానుల వ్యక్తిగతమని పేర్కొంది. ఈమేరకు టీఎఫ్‌పీసీ సెక్రటరీ టి.ప్రసన్నకుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.'గుంటూరు సహా ఆంధ్రాలోని పలువురు సినిమా థియేటర్ల యజమానులు కొన్ని నెలలుగా తగిన ఆదాయం పొందలేకపోతున్నారని, దీంతో డిజిటల్ ప్రొవైడర్లకు ఛార్జీలు చెల్లించలేకపోతున్నారన్న కారణాన్ని చూపుతూ సినిమా ప్రదర్శనలు నిలిపివేసినట్టు మా దృష్టికి వచ్చింది. తెలంగాణలోనూ కొందరు థియేటర్ల యజమానులు.. ఆశించిన స్థాయిలో ప్రేక్షకులు రావడం లేదని ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. ఎన్నికలు, ఐపీఎల్ కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. ఓ అసోసియేషన్ వల్లే థియేటర్లు మూతపడ్డాయంటూ వస్తున్న వార్తలను మేం ఖండిస్తున్నాం"సినిమా థియేటర్ యజమానులుగానీ, మరే ఇతర అసోసియేషన్‌గానీ అపెక్స్ బాడీలకు (తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి) ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. కాబట్టి 'థియేటర్లు బంద్' అనే ప్రచారంలో నిజం లేదు. మా సంస్థలు తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఎప్పుడూ కృషి చేస్తాయి' అని ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలోని సింగిల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాలు బుధవారం నుంచి పది రోజులపాటు ప్రదర్శనల్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ప్రజా సమస్యలపై గలమెత్తడంలో నాకు చట్టసభ అయినా జిల్లా పరిషత్ అయినా ఒకటే

### ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ ప్రజా జ్యోతి మే 16:** అబద్దాలు,అభూత కల్పనల ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన సహజసిద్ధమైన అలవాటు అవకాశవాదంతో ప్రజలను మళ్ళీ వచించేందుకు సిద్ధమైంది అని ఘ-ట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు, గురువారం మేడ్చల్ లో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సమావేశంలో ఆయన అనేక అంశాలపై విస్తృతంగా మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్లో



అత్యవసరమైన వాటిని ప్రాధాన్యత అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ పాలనా వైఫల్యాల వైభవాల కొనసాగింపుగా ప్రస్తుత కుంటి సాకులు,దాటవేతలతో పొద్దు గడుపుతూ రైతన్నలు అనేక ఆటు పొట్లను ఎదుర్కొని పండించిన పంటను సకాలంలో కొనకుండా కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి ఆలస్యం వల్ల దళారులె దిక్కు అయ్యేలా చేస్తూ మరొకవైపు గత ప్రభుత్వ దౌర్భాగ్య విధానాన్నే కొనసాగింపుగా తూకంలో నలభై కిలోల బస్తాలను నింపాల్సిన చోట తాలు,తరుగు పేరుతో 2.5 కిలోలు ఎక్కువ తూకం వల్ల రైతు క్వింటాలుకు 5 కిలోల మేర నష్టపోయే విధంగా చేస్తూ వారి చెమట,రక్తాన్ని పీల్చి పిప్పి చేసే ప్రయత్నం అని దుమ్మెత్తిపోశారు రైతులకు ఇచ్చిన ప్రదాన హామీల్లో ఒకటైన మద్దతు ధర పెంపుతో కొనుగోలు చేస్తాం అన్న అంశాన్ని పక్కనబెట్టి పాత ధరలకే కొనుగోలు చేస్తుండడం చూస్తుంటే ఆ హామీని తుంగలో తొక్కినట్టే కనిపిస్తుంది అని దుయ్య బట్టారు.

ఎన్నికల ప్రచార సభల్లో వృద్ధులను వికలాంగులను పండుటాకులు,అభాగ్యులు అంటూ ఊకదంపుడు ఉపన్యాసాల ద్వారా వారికి అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడేమో కేవలం సదరం సర్టిఫికెట్ల జారీ చేస్తూ నూతన పెన్షన్లు జారీ చేయకపోవడం వల్ల ఇస్తామన్న 4000 పక్కనబెడితే ఇప్పటికే అమలులో ఉన్న వృద్దులకు 2000 మరియు వికలాంగులకు 3000 పెన్షన్లు అందక పోవడం కాంగ్రెస్ పార్టీ చేతకాని తనానికి నిదర్శనం అని,ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడి అర్హులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఇక గత అవినీతి ప్రభుత్వ పాలనకు కొనసాగింపుగా మరింత దిగజారి అవినీతిని లీగలైజ్ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ పాలన ఉన్నదని,రాజధానికి కూత వేటు దూరంలో కోట్ల విలువ చేసే భూముల చెరబట్టడం దగ్గర నుండి,అనేక చెరువులు, అనధికారిక లే అవుట్లు,నిర్మాణాల విషయంలో పదుల సార్లు జిల్లా కలెక్టర్ కు స్వయంగా ఆధారాలతో పిర్యాదు చేసినప్పటికీ ఉలుకు పలుకు లేకుండా ఉండడం చూస్తుంటే అవినీతికి ఆరు నెలల కాలంలోనే ఎంతగా వ్యవస్థల్లో జొప్పించారు అనే విషయం తేటతెల్లం అవుతుంది అని విమర్శించారు.చెప్పిన హామీల అమలుకు తాను మేడ్చల్ నియోజకవర్గ శాసన సభ్యుడిగా అసెంబ్లీలో ప్రశ్నించే అవకాశం తృటిలో చేజారినప్పటీకి వారి పక్షాన శాసనసభ తరువాత స్థానంలో విస్తృత ప్రజలకు ప్రతినిత్యం వహించే జిల్లా పరిషత్ సమావేశంలో తాను లేవనెత్తిన అంశాలను అధికారులు మరియు అధికార పార్టీ చెవులు పెద్దవి చేసుకొని ఆలకించి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యులు,వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## లూనానును ఢీ కొట్టిన లారీ.. వ్యక్తి మృతి

### మాల్ లో మర్రిగూడ చౌరస్తా వద్ద ఘటన

**యాచారం, మే 16 (ప్రజాజ్యోతి):** బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి తన సొంతూరుకు వెళుతున్న ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో మాల్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. మాల్ వద్ద లూనాను లారీ ఢీకొనడంతో 55 ఏళ్ల వ్యక్తి మృతి చెందారు. గురువారం సిఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మర్రిగూడ మండలానికి చెందిన కుదాబక్ష్ పల్లికి చెందిన సిర్పంగి అంతయ్య (55) లూనాపై బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న



క్రమంలో మాల్ వద్ద మర్రిగూడకు వెళ్లే దారికి చేరుకోగానే అతివేగంగా వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది. తలకు తీవ్ర గాయాలవ్వడంతో స్థానికులు కొందరు సమీప పీపుల్స్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో సరైన చికిత్స కోసం అక్కడి నుండి ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలోనే మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సిఐ పేర్కొన్నారు.

## ఓక్రిడ్జ్ బాచుపల్లి సీబీఎస్ఈ పరీక్షలో అద్భుత ఫలితాలు

**శేరిలింగంపల్లి,మే16 (ప్రజాజ్యోతి):** ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి 2024 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ పరీక్షలలో అద్భుత ఫలితాలు సాధించింది. సమగ్ర విద్యా విధానం, అంకితభావంతో విద్యా సాధనలో ముందుంది.

ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 12 కోహోర్ట్ మొత్తం 77.2 శాతం సగటు స్కోర్ సాధించింది. ఇందులో 67 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షిన్ సాధించారు. కామర్స్ స్ట్రీమ్‌లో యువ గణేష్ నార్నే అసాధారణంగా 95.4 శాతం స్కోర్‌తో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచారు.నేహా గిరీష్ కలగుడి 90.4 శాతం సాధించారు. సైన్స్ స్ట్రీమ్‌లో ఆదిత్య రామారావు 93 శాతంతో అగ్రస్థానంలో నిలిచారు. సామల కేదార్ రెడ్డి 92 శాతంతో ఉన్నారు. 12వ తరగతి టాపర్ యువ గణేష్ నార్నే మాట్లాడుతూ ముందుకు నడిపించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 10 సగటు స్కోరు 81 శాతంగా ఉంది. ముఖ్యంగా 69 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్లు సాధించారు. శ్రీరామ్ వేణు గోపాలన్ అసాధారణంగా 97 శాతం స్కోర్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు.అనికా రస్తోగి, మనీత్ కౌర్ సంయుక్తంగా 95.6 శాతం స్కోర్‌తో రెండో స్థానంలో నిలిచారు. 10వ తరగతి టాపర్ శ్రీరామ్ వేణుగోపాలన్ మాట్లాడుతూ గణితంలో సరైన స్కోర్ రావడం పట్ల సంతోషిస్తున్నానన్నారు.ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ మా విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలు ఎనలేని గౌరవాన్ని తెచ్చాయన్నారు.మా విద్యార్థులు పెద్ద కలలు కనేలా ఇది చేస్తుందన్నారు.




ఉన్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఓక్రిడ్జ్ నిబద్ధత తిరుగులేనిదన్నారు.ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లిలోని సీబీఎస్ఈ హెడ్ షాలినీ సింఘాల్ మాట్లాడుతూ అసాధారణమైన ఫలితాలతో పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడం అభినందనీయం అన్నారు.ఈ సంవత్సరం ఫలితం ఒక ప్రమాణాన్ని ఏర్పరుచుకుందన్నారు. నిరంతర అభివృద్ధిని కొనసాగించడాన్ని సూచించే 'కైజెన్' ధర్మాన్ని పాఠశాల ఉదహరించిందని తెలిపారు.

## తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికపై పార్టీల దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ముమ్మరం చేశారు. 2021 వ సంవత్సరంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీ అర్ ఎస్ నుండి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో పల్ల రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2021 జరిగిన ఎన్నికల్లో బీ అర్ ఎస్ నుండి పల్లా రాజేశ్వర్ రెడ్డి, బిజేపి నుండి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టలేదు. 2021 ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి, తీన్మార్ మల్లన్న నువ్వానేనా అన్నట్టుగా పోటీ పడగా పల్లా విజయం సాధించారు. ఈ నెల 27 న పోలింగ్ జరగనుండడంతో 10 రోజుల సమయం ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీ అర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బిజెపి అభ్యర్థిగా గుజ్జులా ప్రేమేందర్ రెడ్డి తోపాటు 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న బీ అర్ ఎస్, కాంగ్రెస్ మధ్య పోటి ఉండనుంది. తీన్మార్ మల్లన్న 2021 ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓడిపోయారు. ఈ సారి ఓటమి సానుభూతితో పాటు కాంగ్రెస్ అధికారంలో ఉండటం కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు. ఇక బీ అర్ ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి బిట్స్ ఫీలాని స్టూడెంట్ గా పేరుంది. అంతే కాకుండా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా పనిచేశారు. అంతే కాకుండా బీ అర్ ఎస్ లో పల్లా వర్గంగా పేరుంది. కాబట్టి పల్లా రాజేశ్వర్ రెడ్డి , రాకేష్ రెడ్డి కోసం తీవ్ర కృషి చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి గుజ్జులా ప్రేమేందర్ రెడ్డి పెద్దగా ప్రభావం చూపెట్టక పోవచ్చు. ఎందుకంటే ప్రేమేందర్ రెడ్డి గత రెండు ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపెట్టలేదు. అంతేకాకుండా బిజెపి నుండి కొంత ఓటింగ్ రాకేష్ రెడ్డికి పోలింగ్ అయ్యే అవకాశం లేకపోలేదు. కాబట్టి పోటీ ఇద్దరి మధ్య ఉందని చెప్పవచ్చు. 2021 ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ ఓటు హక్కును ఐదు లక్షల మందికిపైగా నమోదు చేసుకున్నారు. ఉప ఎన్నికపై ఇతరుల పట్టభద్రులకు పెద్దగా ఆసక్తి లేకపోవడంతో ఓటింగ్ నమోదుకు వెనుకడుగు వేశారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలో 4 లక్షల 27 వేల 289 మంది పట్టభద్రులు మాత్రమే తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. అయితే మూడు జిల్లాల పరిధిలో పట్టబద్రుల సంఖ్య లక్షల్లో ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటు నమోదు చేసుకున్నందుకు పట్టభద్రుల ఆసక్తి చూపలేదని చెప్పవచ్చు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో కూడా ఓటు వేసేందుకు పట్టభద్రులు ఉత్సాహం ప్రదర్శిస్తారా అనేది కూడా చర్చనీయాంశంగా మారింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బిజెపి పార్టీలు ఛాలెంజ్ గా తీసుకున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో సిట్టింగ్ స్థానాన్ని వదులుకోకూడదని బీఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవడం కోసం తీవ్ర కసరత్తు చేస్తుంది. ఆయా పార్టీల నేతల సైతం ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. దీంతో ఎట్టి పరిస్థితుల్లో పట్టభద్రుల స్థానాన్ని వదులుకోవద్దని రెండు పార్టీలు చూస్తున్నాయి.

# ధాన్యం చివరి గింజ వరకు కొనే బాధ్యత ప్రభుత్వానిదే

– ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు




జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 16 జుక్కల్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు విషయంలో జుక్కల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు విషయంలో కొంత జాప్యం జరిగిందన్న విషయం తన దృష్టికి వచ్చినట్లు ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జుక్కల్ నియోజకవర్గ రైతులు ప్రతి ఒక్కరూ అధైర్య పడవలసిన అవసరం లేదని రైతులు పండించిన వారి ధాన్యాన్ని రెండు రోజుల్లోగా చివరి గింజ వరకు ధాన్యం సేకరించడం ప్రభుత్వం మరియు తన బాధ్యతగా కొనుగోలు చేసి తీసుకుంటామని అన్నారు. లేనిపోని అపోహలు సృష్టిస్తూ చిల్లర రాజకీయం చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కొంతమంది రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వెన్నంటే ఉంటుందని అన్నారు. మిగిలిన వరి ధాన్యాన్ని నిజామాబాద్ లో గల రైస్ మిల్ లకు వరి ధాన్యం తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఎవరు అధైర్య పడవద్దని విజ్ఞప్తి చేశారు.

# పిట్లంలో జాతీయ డెంగీ వ్యాధి నిర్మూలన దినోత్సవం



జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 16 జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలంలోని జాతీయ డెంగీ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం నాడు పిట్లం సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యాధి నిర్మూలనా కొరకై సిబ్బంది ప్రతిజ్ఞను చేశారు. డెంగ్యూ వ్యాధి లక్షణాల గురించి వ్యాధి ఒకరి నుంచి ఒకరికి ఏ విధంగా వస్తదన్న సంగతి వివరించారు. దోమల గురించి వాటి నిర్మూలనా గురించి %ూ%డీస్ ఈజిప్ట్ దోమ గురించి అవగాహన కల్పించారు డెంగు వ్యాధి లక్షణాలైనా కండరాల నొప్పులు తీవ్రమైన జ్వరము కండ్ల వెలకాల నొప్పి కీళ్ళనొప్పి మొదలగు లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్యాధికారులను సంప్రదించవలసినదిగా వివరించారు అదేవిధంగా ప్రజలు దోమలు కుట్టకుండా దోమతెరలను వాడవలసిందిగా కోరారు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాత టైర్లు కొబ్బరి బొండాలు పనికిరాని పగిలిన వస్తువులు నీరు నిలువ ఉండే విధంగా ఉంచరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ భూమయ్య, పి.హెచ్.న్ అన్వరి బేగం, సూపర్వైజర్స్ యశోద, ప్రిన్సిపల్ హెల్త్ అసిస్టెంట్స్ విజయ్ కుమార్, శ్యామ్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

# కులగణన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

– నీల నాగరాజ్ ముదిరాజ్
– బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 16. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో విలేకరుల సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన ప్రక్రియ చేపట్టిన తర్వాత బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన జరిపి బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ఇప్పటికే హామీ ఇచ్చారని అన్నారు.లోక్ సభ ఎన్నికలు ముగిశాక జూన్ చివరి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలని నిర్వహిస్తామని సీఎం ప్రకటించిన నేపథ్యంలో కులగణన చేపట్టి,రిజర్వేషన్లు పెంచిన తర్వాత మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో బీసీలమంతా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు.

### వీధి నాటకం పాత్రధారులను

# ప్రోత్సహిస్తూ కేఎస్ఆర్ ట్రస్ట్ చే ఆర్థిక సహాయం



పరిగి, మే 16 : (ప్రజా జ్యోతి) పరిగి నియోజకవర్గం, కుల్కచర్ల మండలం, ముజాహిద్ పూర్ గ్రామంలో ఈ నెల 24 నుండి ప్రారంభమవుతున్న శ్రీశ్రీ నల్లపోచమ్మ వీధి నాటకం, జీవిత చరిత్ర నాటకం ఆడుతున్న పాత్రధారులను ప్రోత్సహిస్తూ కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులూరు రాజేశ్వరమ్మ వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, విజయ్, శివ, అర్జున్, నర్సయ్య, చంద్రయ్య, అంజయ్య, మైసయ్య, రామనర్సింలు, కిష్టయ్య, యాదయ్య, నర్సింలు, కృష్ణయ్య, సాయన్న, నర్సింలు, వినయ్, వెంకటయ్య, రాములు, నర్సయ్య, రాములు, నర్సింలు, కృష్ణయ్య, సాయికుమార్, సాయన్న, చంద్రయ్య, నర్సింలు, వినయ్, లక్ష్మయ్య, నర్సయ్య, రాములు, ప్రకాష్, కృష్ణ, భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి వార్తకు స్పందన


ప్రజాజ్యోతి

పడకేసిన పారిశుధ్యం



నవాబుపేట్ మే 16 (ప్రజా జ్యోతి) నవాబుపేట్ మండల కేంద్రంలోని మురుగు కాలువ పరిశుభ్రత గురించి ఈనెల 15వ తేదీ రోజు ప్రజా జ్యోతి పత్రికలో వచ్చిన వార్తను బట్టి అధికారులు స్పందించారు. మండల కేంద్రంలో అపరిశుభ్రంగా ఉన్న మురుగు కాలువను పరిశుభ్రపరచాలని వచ్చిన వార్తపై గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి స్పందించి మురుగు కాలువలో ఉన్న చెత్త చెదారం అదేకరకాల బాటిల్స్ లను గురువారం ఉదయం తీసివేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం సేకరించాలి

– జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ ప్రతినిధి, మే 16(ప్రజా జ్యోతి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వరి ధాన్యాన్నిసేకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ పరిగి మండలం సుల్తాన్ పూర్, బొమ్మరాస్ పెట్ లలో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని వరి కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచుకోవాలని, వరి ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు సూచించాలని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా మేనేజర్ సుగుణ బాయి లు ఉన్నారు.

## వివాహానికి హాజరై శుభాకాంక్షలు
## తెలియజేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్



ధారూర్ మే 16(ప్రజా జ్యోతి) మోమిన్ కలాన్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆమెర్ వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షులు రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ సంతోష్ కుమార్ పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,కౌన్సిలర్ గోపాల్,మాజీ ఏఎంసి చైర్మన్ రాములు,మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,నాయకులు రాజు గుప్తా,వైస్ ఎంపీపీ విజయ్ నాయక్,సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి,వికారాబాద్ మండలం మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# నస్కల్‌లో చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి మృతి

**పరిగి, మే 16 : (ప్రజా జ్యోతి)** నస్కల్ గ్రామంలో ఓ వ్యక్తి పొలంలో ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన జరిగింది. పరిగి ఎస్ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పరిగి మండలంలో నస్కల్ గ్రామానికి చెందిన ముస్తఫా (38) అనే యువకుడు బుధవారం తన తండ్రి పొలం దగ్గర పని వున్నదని చెప్పడంతో మధ్యాహ్నం మూడు గంటలకు పొలంకు వెళ్తున్నానని బయలుదేరిన ముస్తఫా సాయంత్రం అయిన తిరిగి రాకపోవడంతో అతనికి ఫోన్ చేసిన ఫోన్ లేపకపోవడంతో ముస్తఫా తండ్రి మహ్మద్ హుస్సేన్ అతని తన మనుమలు చోటి బీ, ఎండి తాలిం కు ముస్తఫా గురించి అడగగా వాళ్లు అక్కడ రాలేదు అని చెప్పారు. ఇంతకుముందు కూడా చెప్పకుండా బంధువుల ఇంటికి వెళ్లేవాడని అలాగే ఇప్పుడు కూడా అతను ఎవరైనా బంధువుల ఇంటికి వెళ్ళాడని అనుకున్నాడు. మరుసటి రోజు గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో తన చిన్న కొడుకు అయినా ఎండి తాజుద్దీన్ కు గ్రామానికి చెందిన వ్యక్తి ఫోన్ చేసి ముస్తఫా పొలంలో చెట్టుకు ఉరేసుకొన్న విషయం చెప్పాడని మహమ్మద్ హుస్సేన్ తెలిపాడు. ఈ విషయం తన చిన్న కొడుకు ఫోన్ ద్వారా చెప్పడంతో అతను కొంతమంది గ్రామస్థులను తీసుకెళ్ల పొలానికి వెళ్ళగా అక్కడ ముస్తఫా చెట్టుకు వేసుకొని చనిపోయి ఉన్నాడని మృతుడి తండ్రి తెలిపాడు. ఈ విషయంపై పోలీసులకు సమాచార ఇచ్చాడు. మృతుడికి బాగా మద్యం సేవించే అలవాటు ఉండటం వలన ఆ మత్తులోనే ఉరేసుకున్నట్లు మృతుడి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నాడు. ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.



## ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ని
# కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో గురువారం తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ గౌడ్



# పేదింటి కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందజేత



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందించిన ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ తరపున అందించారు. సిద్దిపేట పట్టణానికి చెందిన బుర్ర నర్సింలు గత నెల రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితం అయ్యారు. విషయం తెలుసుకున్న సొసైటీ సభ్యులు సోయెల్ తమ సొసైటీ అధినేత చక్రధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం గురువారం అందించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు సోయాల్ మాట్లాడుతు పేదలకు సేవచేయడం అదృష్టం అన్నారు. కుటుంబ పోషణ భారం కాకూడదని చేయూత అందించామని సొసైటీ సభ్యులు సొయల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, సాయి, జవిద్, సాయిల్, మహేష్, బాను, జహీర్, మల్లవ్వ తదితులున్నారు.

## రక్తంతో ముఖ్యమంత్రి
# చిత్రపటం గీసిన అభిమాని గంగుల హరీశ్వర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే16:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంగుల హరీశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి చిత్రాపటాని తన రక్తంతో గీసి అభిమాన్యం చాటుకున్నాడు. కొడంగల్ నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికై నిర్విరామంగా శ్రమిస్తు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సుకు సుమారు 4900 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతా భావంతో మద్దూరు మండలానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంగుల హరీశ్వర్ రెడ్డి తన రక్త నమ్మునాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటం తన స్వహస్తాలతో గీసి గురువారం రోజు ముఖ్యమంత్రి నివాసంలో చిత్రపటాన్ని ఆయనకు అందించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించుటకు నియోజకవర్గ ప్రజలు వెన్నంటే ఉంటామని ముఖ్యమంత్రికి తెలియజేశారు. రక్తనమునాతో చిత్రపటాన్ని గీసిన హరీశ్వర్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు చాటుకుంటున్నారు.



## హమాలి కార్మికునిగా
# మారిన బీఆర్ఎస్ నాయకులు పరుశరాములు గౌడ్

**నంగునూర్ ప్రజాజ్యోతి :** రాంపూర్ గ్రామంలో రెండు రోజుల నుండి ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రానికి లారీలు రాకపోవడంతో రైతులు వర్షం వచ్చే పరిస్థితి ఉందని ఆందోళన చెందుతుంటే. బీఆర్ఎస్ సీనియర్ నా యకులు ఏడ్ల సోమిరెడ్డి తో మాట్లాడి లారీ తెప్పించి దగ్గరుండి హమాలి కార్మికుల తోటి లారీ లోడు చేయించారు . రైతుల తరపున పరుశరాములు గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## కార్యకర్త కుటుంబాన్ని
# పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ మే 16 ప్రజా జ్యోతి** రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బ్యాగరి శివ కుమార్ అకస్మాత్తుగా మృతి చెందగా గురువారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బ్యాగరి శివ కుమార్ మృతి పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. బ్యాగరి శివ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. చిన వయస్సులో శివ మృతి చెందడం చాలా బాధ కలిగిస్తుందన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ. యవజన నాయకులు ఇప్ప దయాకర్. గల్యా దయాకర్ రెడ్డి . మురళి గౌడ్. మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్. మాసాన్ పల్లి రాజు. నవీన్ గౌడ్. నాయకులు. తదితరులు ఉన్నారు.

# జాతీయ డెంగ్యూ అవగాహన ర్యాలీ



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 16 :** "జాతీయ డెంగ్యూ దినోత్సవం" సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ .శశికళ ర్యాలీ ని గురువారం ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పాత డిఎంహెచ్ఓ ఆఫీస్ లో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. నినాదాలతో పాత బస్టాండ్ వరకు ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి మన ఇంటిలో తిరిగే ఇడీస్ విజిప్టి అనే దోమ కాటు వలన అర్బో వైరస్ మన శరీరంలో ప్రవేశించడం వలన వస్తుందని, ఈ దోమ పగటిపూట ఎక్కువగా కుడుతుందని, ఈ దోమకు మళ్లీమళ్లీ కుట్టే స్వభావం ఉండడం వలన ఇంటిలోని ఒకరి కంటే ఎక్కువ మందికి డెంగ్యూ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండ చూసుకొని, మురికి గుంటలు లేకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాలలో ఉన్న తొట్లు పూల కుండీలను వారానికి ఒకసారి శుభ్రం చేసుకొని ఎండ బెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్రవంతి, డాక్టర్ జి రాజు, సిహెచ్ఓ రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్లు శ్యాంసుందర్ మక్సుద్, సీసీ వెంకటేష్, డివిఎల్ఎం నరేంద్రబాబు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ అర్బన్ హెల్త్ సెంటర్ అబ్రహం, హనుమంతు, నర్సింలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### – తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 16 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో రైతు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల మరియు రోగాల బారినపడి దిగుబడి తగ్గిపోయి రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెట్టిన పెట్టుబడి రాక రైతులు లబోదిబోమంటున్నారని ఆయన అన్నారు. అలాగే అకాల వర్షాలు మరింత కుంగదీశాయి. తేమశాతం సంబంధం లేకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వము క్వింటాల్ కు 500 బోనస్ చెల్లించాలి, లేని పక్షాన రైతు పక్షపాతిగా పోరాటం చేస్తామని తెలుగుదేశం పార్టీ తరుపున హెచ్చరిస్తున్నాం అని అన్నారు.



# రైతులకు ఇస్తానన్న బోనస్ 500 రూ. వెంటనే ఇవ్వాలి

### - మఖ్తల్‌లో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ నిరసన
### - క్వింటాలు వడ్లకు 500రూ. బోనస్ ఇస్తానని చెప్పి
### రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసింది: మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 16 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు క్వింటాలు వడ్లకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ ను వెంటనే చెల్లించాలని గురువారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ తాసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ కార్యకర్తలతో మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నిరసన చేపట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి %దీ=వా% కార్యకర్తలతో కలిసి రైతులకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో గద్దెనెక్కెందుకు కాంగ్రెస్ ఉచిత హామీలు ఇచ్చి ఇప్పుడు గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరచకుండా రాష్ట్ర ప్రజలను మరియు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే రైతు పండించిన వరి ధాన్యం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని బోకాష్ హామీలు ఇచ్చి గద్దనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 500 రూపాయల బోనస్ ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అమలుగానే హామీలు ఇచ్చి గతనెక్కడం కాదు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మి గెలిపించిన రాష్ట్ర ప్రజలను మోసం చేయవద్దన్నారు. తమ బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కెసిఆర్ నాయకత్వంలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకోవడం జరిగిందని రైతు పండించిన వరి ధాన్యాన్ని రైతు కల్లాల వద్దకే వెళ్లి కొనుగోలు చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండించిన వరి ధాన్యానికి క్వింటాలు వరికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటూ కొత్త డ్రామా మొదలుపెట్టి ఆ రైతులను మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించే అన్ని రకాల వరి ధాన్యాలను కొనుగోలు చేసి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని లేనిచో మరెన్నో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్ని పథకాలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మెడలు వంచుతామని అన్నారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## దేవాలయాలు ఆధ్యాత్మిక
## చింతనకు నిలయాలు -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మే 16,(ప్రజాజ్యోతి):** దేవాల యాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు అని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కళ్యాణ్ నగర్ లో గల శ్రీ లక్ష్మి గణపతి దేవా లయం సప్తమి వార్షికోత్స వ వేడుకకు ఎమ్మెల్యే హాజరైనారు. ఈ సంద ర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని, భక్తులకు ఏర్పా టు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మిగణపతి దేవాలయ కమిటీ సభ్యులు శ్రీమన్నా రాయణ, శ్యాంసుందర్, రామచంద్ర మూర్తి, భాస్క రరావు, వెంకటరమణ, రాధాకృష్ణ, భీమశంకర్, శివ రామకృష్ణ, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియే షన్ కమిటీ సభ్యులు, జవహార్ నగర్ కార్పొరే షన్ కార్పొరేటర్ ఏకే. మురుగేష్, మాజీ కార్పొ రేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రె డ్డి, చిన్న యాదవ్, నవీన్ యాదవ్, సూర్యప్రకాష్, అరుణ్, తేజరావు, శ్రీధర్, భరత్, వైశాలి, సూర్య కుమారి, రజిత, కవిత, కాలనీ వాసులు, బిఆర్ ఎస్ కార్యకర్తలు,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ‘ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్’ షో తారాగణాన్ని ప్రకటించిన సోని



**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** భారతీయులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్’ షోకి కొత్త తారాగణాన్ని సోనీ లైవ్, ఎమ్మే ఎంటర్‌టైన్‌మెంట్ గురువారం ప్రకటించాయి. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో సరోజినీ నాయుడుగా మలిష్కా మెండోన్సా, లియాఖత్ అలీఖాన్‌గా రాజేష్ కుమార్, విపి మీనన్ గా కెసి.శంకర్ నటిస్తున్నారు. సరోజినీ నాయుడు, వీపీ మీనన్, లియాఖత్ అలీ ఖాన్ స్వాతంత్ర్య పోరాట శకంలో కీలక వ్యక్తులుగా ఉన్నారు. సరోజినీ నాయుడు పాత్ర గురించి మలిష్క మాట్లాడుతూ ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్‌లో నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినీ నాయుడు పాత్రను పోషించడం గర్వకారణం అన్నారు. లియాఖత్ అలీ ఖాన్ పాత్ర గురించి రాజేష్ శర్మ మాట్లాడుతూ లియాఖత్ అలీ ఖాన్ పాత్రలో లీనమవడం తన కెరీర్‌లో కీలకమైన క్షణం అన్నారు. ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్‌ను స్టూడియోనెక్స్ట్, సోనీ ఎల్ఐవి సహకారంతో ఎమ్మే ఎంటర్‌టైన్‌మెంట్(మోనిషా అద్వానీ, మధు భోజ్వానీ) నిర్మించారు. నిఖిల్ అద్వానీ షోరన్నర్, డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అభినందన్ గుప్తా, అద్వితీయ కరేంగ్ దాస్, గుందీప్ కౌర్, దివ్య నిధి శర్మ, రేవంత సారాభాయ్, ఏతాన్ టేలర్ కథను అందించారు.

# తోటి పాత్రికేయునికి మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ సాయం



**మల్కాజిగిరి, మే16, (ప్రజాజ్యోతి):** గుండె పోటుకు గురై స్టంట్ వేయించుకున్న తోటి పాత్రికేయునికి మల్కాజి గిరి ప్రెస్‌క్లబ్ (518/2023) ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇటీవల మల్కాజిగిరి కి చెందిన ఓ తెలుగు దిన పత్రిక విలేకరి కుమ్మరి రాజుకు ఛాతి నొప్పి రావ డంతో యశోద హాస్పిటల్‌లో చేరాడు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించగా, ఒక వాల్వు బ్లాక్ అయిందని, వెంటనే స్టంట్ వేయించు కోవాలని సూచించారు. తోటి విలేఖరికి తమ వంతు అండగా ఉండాలని తలచిన మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ (518/2023) ప్రతిని ధులు ఉడుతా భక్తిగా రాజుకు రూ. 12,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సాటి మనిషి ఆపదలో ఉన్న ప్పుడే తమ వంతు సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకో వాల్సిన అవసరం ఉందని మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్.బాల రాజు, కార్యదర్శి విశాల్ యాదవ్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజి గిరి ప్రెస్ క్లబ్ కోశాధికారి రెహ్మాన్, ముఖ్య సలహా దారులు సునీల్ రెడ్డి, లవ కుమార్, సభ్యులు శివ కుమార్, శ్రీకాంత్, మనో హర్, మహేందర్, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ‘రాగిడి లక్ష్మారెడ్డి’ గెలుపు కోసం పని చేసిన
## కార్యకర్తలకు కృతజ్ఞతలు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మే 16, (ప్రజాజ్యోతి):** మల్కాజి గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి’ గెలుపు కోసం పని చేసిన పార్టీ శ్రేణు లకు ప్రత్యేక కృతజ్ఞతలు అని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే అధ్యక్షతన తన క్యాంపు కార్యాలయంలో కార్పొరే టర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులతో మల్కాజిగి రి నియోజక వర్గం లోక్ సభ ఎన్నికల ఓటింగ్ సర ళిపై సమీక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి డివిజన్ లో ఉన్న పోలింగ్ బూత్ లలో ఓటింగ్ సరళి, బిఆర్ఎస్ కి పడే ఓట్ల వివరాలు అడిగి తెలుసు కున్నారు. మల్కాజిగిరి పార్లమెం ట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు మీనా ఉపేం దర్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజ య్య, బద్దం పరుశురాం రెడ్డి,జేఏసి వెంకన్న , లడ్డు నరేందర్ రెడ్డి, కరంచంద్, జీ కే హనుమంత్ రావు, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్ , ఢిల్లి పరమేశ్, చిన్నాయాదవ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాద వ్, శోభన్, మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీం, ఉస్మాన్ సంతోష్, మహేష్, జనార్ధ న్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో కార్పొరేటర్ శ్రవణ్ కిడ్నాప్..!

### - సైబర్ క్రైమ్ పోలీసుల అదుపులో కార్పొరేటర్ శ్రవణ్...?

**మల్కాజిగిరి, మే 16, (ప్రజాజ్యోతి):**మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి. శ్రవణ్ కుమార్ ను గుర్తు తెలియని వ్యక్తులు బలవంతంగా కారులో తీసుకుని వెళ్ళారు.ఈ ఘటన మల్కాజిగిరి లో కలకలం రేపింది. వివరా లిలా ఉన్నాయి. గురు వారం సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని దుండగులు ఓ కారులో కార్పొరేటర్ కార్యాలయానికి వచ్చా రు. ఆయనను బలవంతంగా కారులో తీసుకుని వెళ్లారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ వార్త మల్కాజిగిరిలో దావానంలా పాకడంతో పెద్ద ఎత్తున బిజేపి నాయకులు, కార్యకర్తలు కార్పొరేటర్ కార్యాలయా నికి తరలి వచ్చారు. అనంతరం అక్కడి నుంచి కార్పొరేటర్ తండ్రి, బీజేపీ సీనియర్ నేత రాంబాబుతో కలిసి మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ కు తరలి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. తన కుమారు డిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి కిడ్నాప్ చేశారని రాంబా బు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించగా కార్పొరేటర్ ను, పోలీసు వాహనంలో బలవంతంగా తీసుకు వెళ్లినట్లు తెలుస్తుందని రాంబాబు తెలిపారు. ఒక వేళ ఏదైనా కేసులో పోలీసులు అరెస్ట్ చేయదలిస్తే ముం దుగా స్థానిక పోలీసులకు కాని, కుటుంబ సభ్యులకు గాని సమాచారం అందిం చాల్సి ఉంటుందన్నారు. కాని ఎటువంటి సమాచా రం ఇవ్వకుండా ఆయన ను బలవంతంగా తీసుకు వెళ్లారని కార్పొరేటర్ తండ్రి



రాంబాబు వాపో యారు. ఇదిలా ఉండగా, కార్పొరేటర్ శ్రవణ్ ను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

# యూరో-పిసిఆర్ ప్రదర్శించిన మెరిల్ లైఫ్ సైన్సెస్

హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) : భారతీయ వైద్య పరికరాల తయారీ సంస్థ మెరిల్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ల్యాండ్ మార్క్ ట్రయల్ 30 రోజుల ప్రాథమిక ఫలితాలను ఫ్రాన్స్‌లోని పారిస్ వేదికగా ఈ సం.లో యూరో-పిసిఆర్ ప్రదర్శించినట్లు ల్యాండ్ మార్క్ ట్రయల్ ఛైర్మన్, స్టడీ డైరెక్టర్ ప్రొఫెసర్ సెర్రూస్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో ప్రస్తుత పద్ధతులను విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉన్న మొదటి మూడు లేట్ బ్రేకింగ్ ట్రయల్స్‌లో ల్యాండ్ మార్క్ ను ఒకటిగా యూరో-పిసిఆర్ ద్వారా గుర్తించ బడిందన్నారు. మెరిల్ కార్పొరేట్ స్ట్రాటజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ భట్ మాట్లాడుతూ హృదయ నిర్మాణాత్మక అంశాల్లో విజయవంతమైన అభివృద్ధికి ల్యాండ్ మార్క్ ఆర్సీటీ మైవల్ ట్రాన్స్‌కాథెటర్ హార్ట్ వాల్వ్(టీహెచ్ వీ) సిరీస్‌కు ప్రభావవంతమైన ఫలితాలను వెల్లడించిందన్నారు. ఇది నాన్‌ఫీరియారిటీని నిర్ధారిస్తుందన్నారు. ల్యాండ్ మార్క్ ట్రయల్ ఫలితాలు ఇతర సమకాలీన టీహెచ్ వీ పరికరాలకు మాకు మాత్రమే కాకుండా మొత్తం వైద్య రంగానికి ముఖ్యంగా టీఏవీఐ చేయించుకుంటున్న రోగులకు మేలు చేస్తుందనని పేర్కొన్నారు.

# ఉపాధి హామీ కూలీలందరికీ పని కల్పించాలి

## – డిఆర్డిఓ శ్రీలత నర్సరీ, ఉపాధి హామీ పనుల పరిశీలన



యాచారం, మే 16 (ప్రజాజ్యోతి): అర్హులైన ఉపాధి హామీ కూలీలందరికీ పని కల్పించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓ శ్రీలత అన్నారు. చింతపట్లలో ఉపాధి హామీ పనులు, నర్సరీ, మొండిగౌరెల్లిలో ఉపాధి హామీ పనులు, పనుల నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల సందర్శనతో పాటు యాచారంలో నర్సరీని డిఆర్డిఓ శ్రీలత, ఏపీడి సక్రియ గురువారం పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆరా తీశారు. సకాలంలో కూలి డబ్బులు అందుతున్నాయా లేదా అని రోజు కూలి ఎంత పడుతుందని కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీలత మాట్లాడుతూ .. ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్యను పెంచాలని కూలీల నమోదు ఎప్పటికప్పుడు పకడ్బందీగా నిర్వహించడంతోపాటు మస్టర్లలో కూలీల నమోదును ఎప్పటికప్పుడు పొందుపరచాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయాలని సూచించారు. కూలీలకు ఇబ్బందులు తలెత్తితే అధికారులు దృష్టికి తేవాలన్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకం పట్ల జాగ్రత్తలు వహించాలని నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా మొక్కలు నాటాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## – పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
## – అధికారులు కాలయాపన చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి
## – తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్





కూకట్‌పల్లి, మే 16 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని గతంలో బిఆర్ఎస్ కబ్జా చేస్తున్నారన్న విషయం లిఖితపూర్వకంగా, ఫోటోలు రూపకంగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోవడం లేదని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అధికారుల తీరుపై మండిపడ్డారు. 129 డివిజన్ సంజయ్ గాంధీనగర్లో గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న బిఆర్ఎస్ నాయకుల పై గతంలో జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివిజన్ సీనియర్ నాయకులు గొల్ల జాన్ జిహెచ్ఎంసి అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భూపతి రెడ్డి కి, జ్యోత్స్న శివారెడ్డి కి, పున్నారెడ్డి కి, కెఎం ప్రతాప్ కి, కూన శ్రీశైలం గౌడ్ వారితోపాటు జిహెచ్ఎంసి ప్రిన్సిపల్ సెక్రటరీ కి, బాలానగర్ ఏసీపీ కి లికితపూర్వకంగా ఫిర్యాదును చేయడం జరిగిందీ అని అన్నారు. విచిత్రం ఏంటి అంటే ఈ కబ్జాదారులను డివిజన్ కి సంబంధించిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహించడం హాస్యాస్పదంగా ఉందని, మరి వారి పేర్లు కూడా ఫిర్యాదులో చేర్చడం జరిగిందని అన్నారు. ఎవరున్నా లేకున్నా పార్టీ కోసం నిలబడతామని, అవసరమైతే ప్రాణాలను సైతం లెక్కచేయబోమని ఈ సందర్భంగా గొల్ల జాన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ అధ్యక్షులు రహమతుల్లా, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ

# గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు


## – కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్‌పల్లి, మే 16 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ గెలిపే ధ్యేయంగా పార్లమెంట్ ఎన్నికలలో పనిచేసిన ప్రతి ఒక్కరికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం ఆయన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు మర్యాద పూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం కోసం పనిచేసిన ప్రతిఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, పుట్టం దేవి, సౌందర్య, అనురాధ, కృష్ణవేణి, యోగేశ్వరి, నాగలక్ష్మి, నిర్మలమ్మ, అన్నపూర్ణ, శ్యామల, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాల సిబ్బందికి

# ప్రతినెల వేతనాన్ని అందిస్తున్న శ్రీరంగం ఫౌండేషన్




కూకట్‌పల్లి, మే 16 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు, అదేవిధంగా పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ను కోరగా అందుకు శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2023 -2024 విద్యా సంవత్సరానికి గాను ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం మే నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతుల మీదుగా వారి కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాల్య స్మృతులు ఎప్పటికీ మధురానుభూతులే

## – ఆద్యంతం అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




యాచారం, మే 16 (ప్రజాజ్యోతి): చింతపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008 - 09 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది. తమ్మలోనిగూడ గేట్ సమీపంలోని నిరిచ్ మండ్ హోటల్లో గురువారం నిర్వహించిన పూర్వ విద్యార్థులంతా పూర్వ ఉపాధ్యాయులతో కలసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 15 ఏళ్ల అనంతరం వారంతా ఒకే చోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్ననాటి బాల్య స్మృతులు ఎప్పటికీ మధురానుభూతులే అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. నాటి పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ యువత వీలైనంతగా సమాజానికి దోహదపడే సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల్ని సన్మానించి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తయ్య, యాదయ్య, మధుమోహన్, రాజు, అంజయ్య పూర్వ విద్యార్థులు మేకమ్ ఐలేష్, పత్తి రాజు, శ్రీలత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## 11 ఛాంపియన్ క్రికెట్ టీంకి తన సొంత డబ్బులతో జెర్సీ అందజేశారు



మొయినాబాద్ మే 16 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల కేంద్రంలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు మాల యాదయ్య. తన సొంత డబ్బులతో 11 ఛాంపియన్ క్రికెట్ టీమ్ నంబర్స్ కి డ్రెస్ (జెర్సీ) అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన క్రీడలలో క్రికెట్ ముఖ్యమైనది. క్రికెట్ ను అందరూ ఆదరిస్తున్నారు. మా చిన్నతనంలో మేము చెక్కతో తయారు చేసిన బ్యాటు. మరియు స్టంపర్ బాల్. బంతులతో క్రికెట్ ఆడేవాళ్ళం. ఇలా మైదానంలో కాకుండా గల్లీలో క్రికెట్ ఆడే వాళ్ళమ్మ చిన్నతనంలో. యాదయ్య ఈ సందర్భంలో తెలిపారు. ఈ అవకాశం అందించినందుకు చాలా సంతోషం అన్నారు. నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెర్సీని అందజేశారు. 11 ఛాంపియన్ టీమ్ కెప్టెన్. నవీన్ గౌడ్. టీమ్ నెంబర్.సన్నీ యాదవ్. సంజయ్ గౌడ్. ప్రవీణ్. దీపక్ .మిస్బా. మరియు టీమ్ నెంబర్స్ ఉన్నారు.

## ఓక్రిడ్జ్ బాచుపల్లి సీబీఎస్ఈ పరీక్షల్లో అద్భుత ఫలితాలు

శేరిలింగంపల్లి,మే16 (ప్రజాజ్యోతి): ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి 2024 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించింది. సమగ్ర విద్యా విధానం, అంకితభావంతో విద్యా సాధనలో ముందుంది. ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 12 కోహోర్ట్ మొత్తం 77.2 శాతం సగటు స్కోర్ సాధించింది. ఇందులో 67 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్ సాధించారు. కామర్స్ స్ట్రీమ్‌లో యువ గణేష్ నార్నె అసాధారణంగా 95.4 శాతం స్కోర్‌తో టాప్ పెర్ఫార్మర్‌గా నిలిచారు.నేహా గిరీష్ కలగుడి 90.4 శాతం సాధించారు. సైన్స్ స్ట్రీమ్‌లో ఆదిత్య రామారావు 93 శాతంతో అగ్రస్థానంలో నిలిచారు. సామల కేదార్ రెడ్డి 92 శాతంతో ఉన్నారు. 12వ తరగతి టాపర్ యువ గణేష్ నార్నె మాట్లాడుతూ ముందుకు నడిపించిన ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓక్రిడ్జ్ బాచుపల్లిలోని గ్రేడ్ 10 సగటు స్కోరు 81 శాతంగా ఉంది. ముఖ్యంగా 69 శాతం మంది విద్యార్థులు డిస్టింక్షన్లు సాధించారు. శ్రీరామ్ వేణు గోపాలన్ అసాధారణంగా 97 శాతం స్కోర్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు.అనికా రస్తోగి, మనీత్ కౌర్ సంయుక్తంగా 95.6 శాతం స్కోర్‌తో రెండో స్థానంలో నిలిచారు. 10వ తరగతి టాపర్ శ్రీరామ్ వేణుగోపాలన్ మాట్లాడుతూ గణితంలో సరైన స్కోర్ రావడం పట్ల సంతోషిస్తున్నానన్నారు.ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ మా విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలు ఎనలేని గౌరవాన్ని తెచ్చాయన్నారు.మా విద్యార్థులు పెద్ద కలలు కనేలా ఇది చేస్తుందన్నారు. ఉన్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఓక్రిడ్జ్ నిబద్ధత తిరుగులేనిదన్నారు.ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లిలోని సీబీఎస్ఈ హెడ్ షాలిని సింఘాల్ మాట్లాడుతూ అసాధారణమైన ఫలితాలతో పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడం అభినందనీయం అన్నారు.ఈ సంవత్సరం ఫలితం ఒక ప్రమాణాన్ని ఏర్పరుచుకుందన్నారు. నిరంతర అభివృద్ధిని కొనసాగించడాన్ని సూచించే 'కైజెన్' ధర్మాన్ని పాఠశాల ఉదహరించిందని తెలిపారు.

## జననేత ఎమ్మెల్యే యాదయ్య పుట్టినరోజు పండ్ల పంపిణీ

– ఎమ్మెల్యే యాదయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



చేవెళ్ల మే 16(ప్రజా జ్యోతి): జననేత చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో చేవెళ్ల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మాట్లాడుతూ... పేదల పెన్నిధి జననేత చేవెళ్ల అభివృద్ధి ప్రధాత హైట్రిక్ ఎమ్మెల్యే కాలె యాదయ్య కు చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ తరఫున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యాదన్న పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే యాదయ్య నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని చేవెళ్ల ప్రాంత ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సామ నరేందర్ రెడ్డి, ఊరడి రాంప్రసాద్, ఎర్రోళ్ళ మహేందర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుర్ర మహేష్, వెంకటేష్, రాజు, రాఘవేందర్ రెడ్డి, ఎల్లయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో వాహనాల వేలం

శేరిలింగంపల్లి,మే 16 (ప్రజాజ్యోతి) : సైబరాబాద్ కమిషనరేట్‌లోని మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేరుకుపోయిన 522 పాడుబడిన/క్లెయిమ్ చేయని వివిధ రకాల వాహనాలను త్వరలో వేలం వేయనున్నట్లు సైబరాబాద్ పోలీసులు ప్రకటించారు. సైబరాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ యాక్ట్ 2004 ఆర్/డబ్ల్యు సెక్షన్ యొక్క అధికార యు/ఎస్ 6(2), 7 ప్రకారం బహిరంగ వేలం ద్వారా ఈ వాహనాలను తీసివేయాలని ప్రతిపాదించబడింది. ఈ వాహనాలకు సంబంధించి ఎవరికైనా యాజమాన్యం/ హైపోథికేషన్ అభ్యంతరం ఉంటే, వారు సైబరాబాద్ కమిషనరేట్‌లోని పోలీస్ కమిషనర్‌లో దరఖాస్తు చేసి నోటిఫికేషన్ తేదీ నుండి ఆరు నెలల వ్యవధిలో తమ వాహనాలను క్లెయిమ్ చేసుకోవచ్చని ఒక ప్రకటనలో పేర్కొంది. విఫలమైతే పాడుబడిన / క్లెయిమ్ చేయని వాహనాలు బహిరంగ వేలం నిర్వహించబడతాయి తెలిపారు. వాహనాల వివరాలు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో ఎన్ వీరలింగం, ఎం టి ఓ –2, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సెల్ నెం.9490617317, సైబరాబాద్ పోలీసుల అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

## చేవెళ్ల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

– కళాశాల ప్రిన్సిపల్ కాంచన లత



చేవెళ్ల మే 16(ప్రజా జ్యోతి): చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం దరఖాస్తులకు ప్రారంభమయ్యాయన్నారు. ఇంటర్ లో పాసైన విద్యార్థులు అర్హులని వెబ్ ఆప్షన్లు ఈనెల 20వ తేదీ వరకు పెట్టుకోవచ్చని సూచించారు. వివిధ కోర్సులకు దోస్త్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## 'ఈటల రాజేందర్'ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ మహిళలు



మౌలాలి, మే 16, (ప్రజాజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి 'ఈటల రాజేందర్' కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మౌలాలి డివిజన్‌కు చెందిన బీజేపీ మహిళ నాయకురాళ్ళు గురు వారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భం గా వారిని, 'ఈటల' శాలువాతో సన్మానించా రు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజేందర్ అన్నను బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన మరుసటి రోజు నుంచి మౌలాలి డివిజన్ లో ఆయన గెలుపు కోసం ప్రతి కాలనీ, బస్తీలలో తాము విస్తృతం గా ఎన్నికల ప్రచారం నిర్వ హించినట్లు చెప్పారు. తాము చేసిన సేవలను గుర్తించి, తమను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు మేకల దీప్తి యాదవ్,స్వరూప, హేమలత, అర్చన, ప్రవ ల్లిక, లక్షిత, గణేష్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో తడిసిన వడ్ల కొనుగోళ్లు ఆపలేదు

– కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ వి ఓర్వలేని ఆరోపణలే

– రాజకీయ పబ్బం గడపడానికే సిఎం వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న బిఆర్ఎస్

– కాంగ్రెస్ నియోజకవర్గ కో కన్వీనర్ కామినేని చక్రధర్ రెడ్డి

సిరిసిల్ల, మే 16, (ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఎక్కడా తడిసిన వడ్లను కొనుగోలు నిలిపివేయలేదన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ కామినేని చక్రధర్ రెడ్డి అన్నారు. సన్న బియ్యంపై సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సన్నాలు పండిస్తే 500 బోనస్ ఇస్తామని, వాటిని పేదలకు పంచుతామన్నారని అన్నారు. కాని దాన్ని కేసిఆర్ వక్రీకరిస్తూ, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో నిరసనలు చేయించడం హాస్యాస్పదమన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ అసలు వడ్లే పండించొద్దన్నాడని, ఇప్పుడు రైతుల మేప్పు కోసం మరో నాటకామాడుతున్నారని, కాని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు. పదవి కోల్పోయిన తరువాత కూడా కేసిఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం మంచికాదన్నారు. కాని కేసిఆర్ పాలనలో ప్రభుత్వం బార్దాన్ లేదనే కారణంతో కూడా వడ్ల కొనుగోలు నిలిపివేసిందని విమర్శించారు. ఏక కాలంలో కాంగ్రెస్ రైతులకు 700 కోట్లు రైతు బంధు రైతులకు అందించారని ప్రశంసించారు. అంగన్ వాడిలకు, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించలేని, బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గు చేట్నన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల 2లక్షల రుణ మాఫీ కై ఒక ఉన్నత ప్రణాళికలతో ముందుకెలుతుందని పేర్కొన్నారు. ఖచ్చితంగా సిఎం చెప్పిన, ఇచ్చిన హామిలన్ని నెరవేరుస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఆకునూరి బాలరాజు, గోనె ఎల్లప్ప, గొల్లపల్లి పరశు రాములు, నక్క నర్సయ్య, అన్నలదాస్ భాను, శ్రీనివాస్ రెడ్డి, మల్లాపురం తిరుపతి, మారుపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

